
## గుట్ట కింద అన్నారంలో కాటమయ్య రక్ష కవచం పంపిణీ



నల్లగొండ-ఆగస్టు 21( సత్య నిష్ఠ): గుట్ట కింది అన్నారం గ్రామంలో సర్పంచ్ ఎం . మల్లికార్జున్ రెడ్డి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను సంఘంలోని ప్రతి సభ్యుడికి అందించాలని కోరారు. గీత కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ పరికరాలు, రక్షణ కవచాలు ప్రతి కల్లుగీత కార్మికులకు అందించాలనిలిలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడువేముల సత్తయ్య రమేష్, వెంకన్న, శంకర్, శివరాం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

22 శనివారం ఆగస్టు 2026 పేజీలు: 3


## సాగర్ జలాలపై కాంగ్రెస్ సర్కార్ రైతు వ్యతిరేక వైఖరి

- నీళ్లు విడుదల చేయకపోతే బీఆర్ఎస్ ఉద్యమం తప్పదు
- తెలంగాణ రైతులకు ఇంత అన్యాయమా?
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




నల్గొండ- ఆగస్టు 22( సత్య నిష్ఠ ప్రతినిధి ): నాగార్జునసాగర్, శ్రీశైలం జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న నీటి తరలింపును అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా నిత్యం నీటిని తరలిస్తున్నారని, నాగార్జునసాగర్‌కు రావాల్సిన నీరు రాయలసీమ ప్రాజెక్టులకు మళ్లిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు. ఈ విషయాన్ని తాను ఇప్పటికే సాక్ష్యాధారాలతో సహా ప్రజల ముందుంచినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ఇష్టానుసారంగా నీటిని తీసుకెళ్లే పరిస్థితి లేదని గుర్తుచేశారు. నాగార్జునసాగర్ పూర్తిగా నిండి సముద్రంలోకి నీరు వెళ్లే పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించే నిబంధన ఉండేదని తెలిపారు. కానీ ప్రస్తుతం ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను నింపుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాగార్జునసాగర్‌లో ఇప్పటి కంటే తక్కువ నీరు ఉన్నప్పటికీ వరుసగా 17 సార్లు సాగునీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడామని చెప్పారు. డెడ్ స్టోరేజ్ పరిస్థితుల్లో కూడా కేసీఆర్ రైతుల కోసం నీరు ఇచ్చి చూపించారని పేర్కొన్నారు. ఎడమ కాల్వ పరిధిలోని లిఫ్ట్ పథకాలకు కూడా పుష్కలంగా నీరు అందించామని గుర్తు చేశారు. ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో 532 అడుగుల నీటి మట్టం ఉందని, సుమారు 30 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎడమ కాల్వకు నీరు ఎందుకు విడుదల చేయడం లేదో రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీళ్లు ఉన్నా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం యాగాలు చేసి చేతులు దులుపుకుంటోందని, రైతులు పంటలు పండిస్తే బోనస్, యూరియా వంటి బాధ్యతలు వస్తాయనే ఉద్దేశంతో కావాలనే సాగునీటిని నిలిపివేస్తోందని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, జిల్లాకు చెందిన మంత్రులు పదవుల భయంతో ఆంధ్రప్రదేశ్‌కు లొంగిపోయి రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. సాగర్ ఆయకట్టు రైతులు కాంగ్రెస్ నాయకులను గెలిపించి తప్పు చేశారని, ఇప్పటికైనా చైతన్యం చెంది తమ హక్కైన సాగునీటి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలను గ్రామాల్లో నిలదీయాలని, ప్రశ్నించి హక్కులు సాధించుకోవాలని సూచించారు. శ్రీశైలం నుంచి వచ్చిన నీరు నాగార్జునసాగర్‌కు రావాల్సి ఉండగా పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారని, ఇప్పటివరకు 148 టీఎంసీల నీటిని అక్కడికి మళ్లించారని ఆరోపించారు. ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి ఎల్‌నినో వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరువేనని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎలా పరిస్థితులు ఉండేవో మళ్లీ అదే పరిస్థితులు వచ్చాయని, ప్రభుత్వం నడిపే సామర్థ్యం కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. వెంటనే నాగార్జునసాగర్ ఎడమ కాల్వతో పాటు అన్ని లిఫ్ట్ పథకాలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమ కార్యాచరణ చేపడతామని, రైతుల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని జగదీష్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నల్లగొండ జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, హుజూర్‌నగర్ ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షరీఫ్‌ను పోలీస్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగింపు




- ఖాకీలైనా కఠినమే : జిల్లా ఎస్పీ నరసింహా

సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)

సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్‌ను పోలీస్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ (డిస్మిస్) జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోతే మండల కేంద్రంలోని ఒక వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన భార్యాభర్తల మృతదేహాల ఘటనపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అత్యంత వేగంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరానికి పాల్పడిన నిందితులను పట్టుకుని, వారిని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ దారుణ హత్య ఉదంతంలో మోతే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్ ప్రధాన నిందితుడిగా తేలడం, అతను ప్రస్తుతం రిమాండ్‌లో ఉండడంతో ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది. చట్టాన్ని రక్షించాల్సిన స్థానంలో ఉండి ఇటువంటి ఘాతుకానికి ఒడిగట్టడం తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంగా భావిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుండి తొలగిస్తూ తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కేసులో ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ లు పెట్టడం జరిగినది. డిఎస్పీ నీ కేసు దర్యాప్తు అధికారిగా నియమించాం. కేసులో త్వరగా తీర్పు రావడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు పంపుతాం. నేరస్థులకు త్వరగా కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నాం. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కంపెంజేషన్ త్వరగా వచ్చేలా చర్యలుతీసుకున్నాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా సొంత శాఖకు చెందిన వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానులేనని ఈ చర్య ద్వారా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

## జీవో 97ను తక్షణమే ఉపసంహరించాలి

■ ఆవుల సంపత్ ఎబివిపి



నల్గొండ-ఆగస్టు 21 ( సత్య నిష్ఠ)

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయ పరిధిలోకి తీసుకురావాలనే నిర్ణయాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర నాయకులు ఆవుల సంపత్ అన్నారు. దశాబ్దాలుగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తున్న పాలిటెక్నిక్ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ, రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలోనే కొనసాగించాలని కోరారు.మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందే అవకాశం కొనసాగుతుందా లేదా అనే అంశంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, విద్యార్థుల నేర ప్రవేశ హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా హామీ ఇవ్వాలని అన్నారు.అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిలిపివేయాలని, పేద విద్యార్థులపై అదనపు ఫీజుల భారం మోపవద్దని డిమాండ్ చేశారు.జీవో 97పై ప్రభుత్వం తక్షణమే పునరాలోచించకపోతే, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ఆందోళనలు, ధర్నాలు చేపడతామని ఆవుల సంపత్ హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

● మామిడాల గ్రామ సర్పంచ్ కొత్తపల్లి సైదులు



నల్లగొండ- ఆగస్టు 21 (సత్య నిష్ఠ )

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మామిడాల గ్రామ సర్పంచ్ కొత్త పల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడాల గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బొల్లెద్దు శరత్ బాబు, కార్యదర్శి సరిత, వార్డ్ మెంబర్ విశ్వనాధుల పుల్లయ్య, జి పి ఓ అశోక్, డీలర్ ఉమా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1, 2 తేదీల్లో పి.డీ.ఎస్.యూ శిక్షణా తరగతులు

● శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నల్లగొండ-ఆగస్టు 21 (సత్య నిష్ఠ)

సెప్టెంబర్ 1, 2-2026 న నల్గొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు అన్నారులి పి.డీ.ఎస్.యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నల్గొండలోని శ్రామిక భవన్ లో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు లు మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 2026 న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుపుతున్నామని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఈ రాష్ట్ర క్లాసులను జి.వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ ప్రారంభిస్తారని, పి.డీ.ఎస్.యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రుడు బి ప్రదీప్, సాదినేని వెంకటేశ్వరరావు పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి, అవినా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ




ఉపాధ్యక్షులు, ఎం శ్రీనివాస్, పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జేడి సారయ్య భారత నాస్తిక సమాజం తదితరులు వివిధ అంశాలపై క్లాసులు బోధిస్తారన్నారు. సమాజం మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందన్నారు. విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కార్పొరేటీకరణకు పాల్పడుతుందన్నారు. పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు వీరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ న్స్ స్కాలర్షిప్ లను విడుదల చేయలేదన్నారు. పాఠశాలల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు. పి.డీ.ఎస్. యూ జిల్లా కార్యదర్శి కామల్ల సంజయ్, జిల్లా నాయకులు అంబటి శ్రీనాద్, మోజెష్, చరణ్, గోపి, శశికుమార్, వేణు గోపాల్,నాగరాజు,జితిన్, వీరేష్ పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఇంటి ఎలివేషన్ అమౌంటును తక్షణమే లబ్ధిదారులకి ఇవ్వాలి

● లేనిపక్షంలో ఆందోళన తప్పదు సిపిఎం హెచ్చరిక..

● రీవాల్యుయేషన్ పెట్టుకున్న వారికి అమౌంట్ తగ్గించి కొడతామన్న ఏ జీవో చెపుతుందని సిపిఎం డిమాండ్..

● నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో విభజించి పాలిస్తున్న అధికారులు

విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా విఆర్ పురం మండలంలోని రేకపల్లి కేంద్రంలో బొప్పెన్ భీమయ్య కార్యాలయంలో కారం సుందరయ్య అధ్యక్షుడు జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ మండలంలోని వడ్డిగూడెం విఆర్ పురం గుండుగూడెం చింత రేగు పల్లి రాజుపేట గ్రామాల్లో టేక్షర్ వాల్యుయేషన్ అమౌంట్ ఇంతవరకు పడలేదని రీవాల్యుయేషన్ పెట్టుకున్న వారికి అమౌంటు లక్ష తగ్గించి కొడతామని చెప్పటం ఏ జీవోలో ఉందని ఏ జీవో ప్రకారం గా తగ్గించి కొడతారని యద్దోవా చేశారు. లక్ష తగ్గించి కొడుతున్న అన్న అమౌంటు ఎవరి జేబులోకి వెళ్తుంది ప్రభుత్వం అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు మాకు ఇష్టం వచ్చినట్టు చేస్తాం అనడం



ఎంతవరకు న్యాయం అమాయక ప్రజలను ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని ప్రాజెక్ట్ కోసం ఇంత త్యాగం చేస్తుంటే ప్రభుత్వం అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా రివాల్యుయేషన్ పెట్టుకున్న వారికి అమౌంటు కొట్టడానికి అధికారులు ఇంత నిర్లక్ష్యగ ఎవరిస్తున్నారని ఇంటి వాల్యుయేషన్ కొంతమందికి చిన్న ఇంటి నిర్మాణానికి పెద్ద అమౌంట్ కొంతమందికి పెద్ద ఇంటికి నిర్మాణానికి చిన్న అమౌంట్ పద్దాయాని ఇది అధికారుల నిర్లక్ష్యమే ఇంటి వ్యాల్యువేషన్ అమౌంట్ కొట్టడానికి లక్ష తగ్గించి కొడతామని అనడంలో అంతర్యం ఏమిటని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకి ఇంత త్యాగం చేస్తున్నా పేద ప్రజలకు అధికారులు ఇచ్చే బహుమతి ఇదే అని నిలదీశారు. పెండింగ్ లో ఉన్న ఇంటి ఎలివేషన్ రీవాల్యుయేషన్ పెట్టుకున్న వారికి ఒక్క రూపాయి తగ్గకుండా రీ సర్వే చేసి తక్షణమే అమౌంటు వాళ్ళ ఖాతాలోకి జమ చేయాలని లేని పక్షంలో ప్రజల్ని కూడగట్టి ఐటిడి ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో విభజించి పాలిస్తున్న అధికారులు గ్రామ సభలో ఎక్కువ నిర్వాసిత కుటుంబాలు ఉంటే ఎక్కడ వారు కోరుకుంటే అక్కడే వాళ్లకి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలి కానీ ప్రభుత్వం వాళ్ల మధ్య విభేదాలు సృష్టించి గందరగోళానికి తెర లేపుతున్నారని వారు మండిపడ్డారు తక్షణమే వారు కోరుకున్న చోటనే స్థలం కేటాయించి ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు కట్టేట్ డేట్ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వాలని.అధికారులు చేస్తున్న తప్పుల వలన, చట్టాల ఉల్లంఘనల వలన నిర్వాసిత కుటుంబాలకు రానున్న కాలంలో మరిన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యే పరిస్థితి.గిరిజనులలో ఓ టి ఎస్ ఆప్షన్ ఎంచుకోవడం ఇబ్బందులను కలుస్తుంది. గిరిజనులలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాలను పరిగణించి అభిప్రాయాలు తెలియకుండా, పూర్తి గిరిజన సమూహ భవిష్యత్తు సురక్షిత స్థానంలో ఉంచే నిర్ణయాలను తీసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు కారం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ నిర్మాణం కోసం భూమి పూజ

- **హాజరైన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నెతి విద్యాసాగర్ ,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్**

**నల్లగొండ–ఆగస్టు 21 (సత్య నిష్ఠ)**
శుక్రవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎన్.ఆర్.ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడునేతి రఘుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలియజేశారు నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు అందరూ ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు.





గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకుల నుండి ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, గౌరవ అధ్యక్షులు కాటం సునీల్ ఉపాధ్యక్షులు మేకల వెంకన్న సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్, టిఎంకె జేఏఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తూడి జనార్దన్ పటేల్ ,నాగులంచ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసుదేవుల వెంకట నరసయ్య ,శేషనాల రఘువీర్ వాలి సమీర్ కుమార్, గాలి వెంకటేశ్వరరావు, వైద్యం వెంకటేశ్వర్లు కేసిడి వెంకట నరసయ్య, నాగులపల్లి శ్యాంసుందర్, జువాజీ ఇంద్రయ్య కంచి సత్యనారాయణ పందిరి వేణు వీడియో జర్నలిస్ట్ చేపూరి రవి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా వెంటనే రాజీనామా చేయాలి

- **నల్లగొండ జిల్లా కోర్టు మందు ఐలు ఆధ్వర్యంలో నిరసన**
- **అనంతుల శంకరయ్య**

**నల్లగొండ–ఆగస్టు 21( సత్యనిష్ట)**
బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా అనుస రిస్తున్న ఏకపక్ష, అప్రజాస్వామిక, రాజకీయ పక్షపాత వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు మందు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చెయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మనన్ కుమార్ మిశ్రా పద్నాలుగు సంవత్సరాలకు పైగా బీసీఐ చైర్మన్ గా కొనసాగుతూ, చట్టబద్ధమైన ప్రజాస్వామిక సంస్థలో అధికారాన్ని వ్యక్తిగతంగా కేంద్రీకరించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, దేశంలోని న్యాయవాదులందరికీ ప్రాతినిధ్యం వహించాల్సిన స్వతంత్ర చట్టబద్ధ సంస్థ అని తెలిపారు. బీసీఐ అధికారిక పదవి, లెటర్హెడ్ను రాజకీయ ప్రకటనలకు ఉపయోగించడం సంస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విమర్శించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ పట్టభద్రులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేయడం




పూర్తిగా ఏకపక్షమైన,చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు మొత్తం బ్యాచ్ను శిక్షించడం రాజ్యాంగ విలువలకు, న్యాయవాదుల చట్టం–1961 నిబంధనలకు విరుద్ధమన్నారు. అనంతరం ఆదేశాల ను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పినప్పటికీ, విద్యార్థుల వృత్తిపరమైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత నుంచి చైర్మన్ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర బార్ కౌన్సిళ్ల స్వతంత్రతలో జోక్యం చేసుకోవడం, ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తులను నామినేషన్ల ద్వారా అధికారస్థానాల్లో నియమించడం, ఎన్నికల ఫలితాల తర్వాత సభ్యుల సంఖ్యను పెంచి ఓడిపోయిన అభ్యర్థులను కౌన్సిళ్లలో కి తీసుకురావడానికి ప్రయత్నించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. న్యాయవిద్య ప్రమాణాలు, న్యాయ కళాశాలల తనిఖీలు, అనుమతులు, విరాళాల సేకరణకు సంబంధించి వస్తున్న తీవ్రమైన ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీసీఐ ప్రజాస్వామిక, స్వతంత్ర, చట్టబద్ధ స్వభావాన్ని పరిరక్షించేందుకు, మనన్ కుమార్ మిశ్రా రాజకీయ పక్షపాత–అప్రజాస్వామిక వ్యవహారశైలికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్పోయిన గౌరవం, విశ్వసనీయత, ప్రజాస్వామిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు మనన్ కుమార్ మిశ్రా వెంటనే బీసీఐ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి జిల్లా నాయకులు డి నర్సాజి, భీమగాని గణేష్, ఎన్ రాములు, పి శేఖర్, దుర్గాప్రసాద్, మురళీకృష్ణ, నాగరాజు, స్వామినాథ్, సతీష్, నితీష్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ అంతానికి పంచాయతీరాజ్ ఉద్యోగులు ఉద్యమించాలి




- **పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు**

**నల్లగొండ–ఆగస్టు 21 (సత్య నిష్ఠ)**
సిపిఎస్ అంతానికి పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు అన్నారు. ఈనెల 23న హైదరా బాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సిపిఎస్ ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేయుటకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉద్యోగులతో, నల్లగొండ జిల్లా సిపిఎస్ ఉద్యమ నాయకుడు కిరణ్ కుమార్ తో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రాణ సంకటంగా మారిందన్నారు. సిపిఎస్ పెన్షన్ విధానం రద్దు చేయుటకు అన్ని శాఖలలోని ఉద్యోగులు ఐక్యమై జేఏసీగా ఏర్పడి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణలోని సిపిఎస్ ఉద్యోగులు మరో తెలంగాణ ఉద్యమం లా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు పంచాయతీరాజ్ ఉద్యోగుల పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని వారు చేసే ఉద్యమంలో ప్రత్యక్షంగా పాలుపం చుకుంటామని తెలిపారు. ఈనెల 23న హైదరాబాద్లోని ఎల్. బి స్టేడియంలో జరిగే సిపిఎస్ ఉద్యోగుల బహిరంగ సభకు నల్గొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, నల్గొండ జిల్లా పరిషత్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంపత్ కుమార్ సూపరిండెంట్ సురేం దర్రెడ్డి, శ్రీనివాస్ చారి ,ఉద్యోగులు హరినాథ్ , శ్రీనివాస్,ప్రవీణ్, విజయ్, శోభ, విజయ భాస్కర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ఎండి గులాం రబ్బాని,రేఖ, రేణుక , ప్రకాష్ ,రజిత ,భాగ్యలత ఇతర పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



- **నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దుర్గయ్య**

**భువనగిరి–ఆగస్టు 21( సత్య నిష్ఠ)**
ఎక్సైజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన దుర్గయ్య అన్నారు. శనివారం ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ :దుర్గయ్య
జనరల్ సెక్రటరీ :భాను చందర్
ట్రెజరర్ :అనిల్
అస్సోసియేట్ ప్రెసిడెంట్ : వెంకటేశ్వర్లు
వైస్ ప్రెసిడెంట్ :జానయ్య
జాయింట్ సెక్రెటరీ :ప్రభు వరం
పబ్లిసిటీ సెక్రటరి :నాగేంద్ర బాబు
Ec మెంబెర్ 1:శ్రీను
Ec మెంబెర్ 2:షాహిన్ బేగం
ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఎన్నిక కు సహకరించిన మిత్రులకు ధన్యవాదములు

# ప్రీ ప్రైమరీ నియామకాలు వెంటనే చేపట్టాలి

- **రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం**

**నల్లగొండ-ఆగస్టు 21 (సత్య నిష్ఠ)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు ఇన్స్ట్రక్టర్, ఆయాలను నియమిం చడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఆ సంఘం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభించింది. కానీ మన జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకం కు నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ నేటికీ నియామక ప్రక్రియ పూర్తి




చేయకపోవడం వలన ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల విద్యాబోధన తీవ్రంగా ప్రభావితం అవుతుందని, ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడి ఆ పాఠశాల విద్యార్థుల విద్యా బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు నమ్మకం కోల్పోయి తమ పిల్లల్ని తిరిగి ప్రైవేట్ పాఠశాల వైపు వెళ్తున్నారని, దీని వలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడి ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ప్రక్రియ ఆగిపోయిందని అనడంలో అర్థం లేదని, అధికారులు చట్టానికి లోబడి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ వెంటనే తగు చర్యలు తీసుకొని నల్లగొండ జిల్లాలో 124 ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోధనకు ఇన్స్ట్రక్టర్ ఆయాలను నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ చేపడుతుందని అన్నారు. నిరసన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల లో మరియు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కోశాధికారి వద్య రాజు, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాసరెడ్డి, మురళయ్య, నలపరాజు వెంకన్న, ఏ చిన్న వెంకన్న, కొామరాజు సైదులు, ఆడిట్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, భాను ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, రాగి రాకేష్, సి.హెచ్.రవీందర్, దాసరి ప్రభాకర్, పద్మ, రమణమ్మ, సూర్య కళ, సంధ్య, రమణ, నాగయ్య మరియు వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు, సెలక్షన్ లిస్ట్ లో మెరిట్ లో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# చైర్మన్గా ఎం శ్యాం కుమార్ ఎన్నిక



- **వైస్ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారిగా షాహిన్ బేగం**

**నల్లగొండ-ఆగస్టు 21 (సత్యనిష్ట):** నల్గొండ,సూర్యాపేట,యాదాద్రి భోనగిరి జనగాం(సి.డి.5)ప్రొహిబిషన్ఎక్సైజ్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ చైర్మన్,వైస్ చైర్మన్ ,ట్రెసరర్ నూతన కార్య వర్గ కమిటీ ఎన్నిక నువ్వు శనివారం నిర్వహించారు. సి.డి.5 ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ ఎన్నికలు స్థానిక నాగ దుర్గ నృత్యాలయంలో జరిగాయి. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ ఎక్సైజ్ సీ.ఐ. బి. ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో సి .డి.5 చైర్మన్ గా యం. శ్యామ్ కుమార్, వైస్ చైర్మన్గా వి.శ్రీనివాసరెడ్డి కోశాధికారిగా షాహిన్ బేగం ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సి .డి.5 చైర్మన్ గా యం. శ్యామ్ కుమార్,వైస్ చైర్మన్ వి. శ్రీని వాస రెడ్డి కోశాధికార షాహిన్ బేగం మాట్లాడుతూ తమ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సి.డి.5 లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్నికలలో సి.డి5 ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# రూపారెడ్డి హత్యను నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ

- **రూపారెడ్డి హత్యను నిరసిస్తూ సెంటర్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ**

**నల్లగొండ-ఆగస్టు 21 (సత్య నిష్ఠ)**

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఒక విద్యావేత్తగా, సమాజం పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన రూపారెడ్డి మరణం తీవ్రంగా కలచివేసిందని డివైఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో



క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేం దుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి ఆలోచనా విధానం, సామాజిక బాధ్యతను నేర్పించిన ఒక విద్యావేత్తను కోల్పోవడం సమాజానికి తీరని లోటని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో వచ్చే మార్పులను గుర్తించి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేం దుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు చెడు వ్యసనాలపై సమాజం మొత్తం ఐక్యంగా పోరాడాలని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కట్ట ప్రభాత్, డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్, నాయకులు కార్లపూడి రాము, మాదాసు రావణ్, యువరాజ్, వేణు చారీ, శ్రీకాంత్, కిరణ్, నాగేష్,కుమార్, రఘు, అనిల్, యశ్వంత్, గిరి, శ్రవణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.